www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 1 ఫిబ్రవరి 2023

5

అన్నమయ్య





కోటిగారిపల్లి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

కేంద్ర బడ్జెట్‌పై కోటి ఆశలు



పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2023-24 బడ్జెట్‌పై అందరిదృష్టి నిలిచింది. జిల్లాలోని విమాన, రైల్వే, ఉక్కు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పెండింగ్ సమస్యలకు పరిష్కారం లభించాల్సి ఉంది. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, పెండింగ్ రైల్వేలైన్లు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, ఉపాధి హామీ పథకం నిధుల పెంపు, రైతుల ఆదాయం రెట్టింపు, మధ్యతరగతి నుంచి 4.6 కోట్ల మంది నుంచి 16 కోట్ల మంది దారిద్ర్యంలోకి జారుకున్న నేపథ్యంలో పేదల అభ్యున్నతి, నిత్యావసరాల ధరల తగ్గింపు సమస్యలు పేదలకు చుట్టుముట్టడం తెలిసిందే. ఇటువంటి సామాన్యులకు సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత లభించనుందా, లేదా అనే అంశంపై ఆసక్తి నెలకొంది. 2023-24 బడ్జెట్ ప్రత్యేకతను సంతరించుకుంది.

- ఉక్కు పరిశ్రమకు ఊతమిచ్చేనా?
- కడప-బెంగళూరు రైల్వేలైన్‌కు నిధులు కేటాయించేనా

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

కేంద్ర బడ్జెట్ 2023- 24 సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రధానంగా రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, గనుల కేటాయింపు, సుమారు రూ.1050 కోట్ల వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధుల పెండింగ్, కడప నుంచి విజయవాడకు రైల్వేలైన్, కడప-బెంగళూరు రైల్వేలైన్లకు కేటాయిం పులపై ఆసక్తి నెలకొంది. వీటిపై ఎనిమిదేళ్లుగా వామపక్ష, ఉక్కు సాధన కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నడుస్తున్న సంగతి తెలిసిందే. గత ఎనిమిది బడ్జెట్ల ఆర్థిక సర్వే, ఎటిఆర్ నివేదికల్లో ఉక్కు పరిశ్రమ ప్రతిపాదన లేకపోవడంతో ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. ఇది ఉద్యమాలకు కేంద్రబిందువుగా మారింది. 2023-24 బడ్జెట్‌లోనైనా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, మైన్స్ కేటాయింపు, విమానాశ్రయ రన్‌వే పొడిగింపు పూర్తి, పెండింగ్ రైల్వే ప్రాజెక్టులకు నిధులు, కడప రైల్వేస్టేషన్ ఆధునీకరణ కేటాయింపులు చేయాల్సి ఉంది. కొన్ని రైల్వేలైన్లకు బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్ర వాటా ఉంటుందని హామీ ఇచ్చినప్పటికీ ఎటువంటి కేటాయింపులు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కడప- బెంగళూరు రైల్వే ప్రాజెక్టు అలైన్‌మెంట్ మార్పును కోరుతూ లేఖ రాసిన నేపథ్యంలో కేటాయి ంపులపై ఉత్కంఠ నెలకొంది. రెండేళ్లుగా సాధారణ బడ్జెట్‌లో రైల్వేబడ్జెట్‌ను కలిపే యడంతో రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల్లో సమాన ప్రాధాన్యత దక్కు తుందనే ఆశించిన వారికి నిరాశే మిగిలింది. కడవ-బెంగళూరు, ప్రొద్దుటూరు-కంభం, భాకరాపేట-గిద్దలూరు, ఓబులవారిపల్లి-వాల్మీకి పురం పెండింగ్ ప్రాజెక్టులుగానే ఉన్నా యి. కడప-బెంగళూరు ప్రాజెక్టు రెండవ దశలో భాగంగా పెండ్లి మర్రి నుంచి రాయచోటి మీదుగా చిత్తూరు జిల్లా వరకు చేపట్టాల్సిన పనులు నిలిచిపో వడం విస్మయాన్ని కలిగి స్తోంది. ఓబులవారిపల్లి- కృష్ణపట్నం రైల్వేలైన్ ప్రారం భించినప్పటికీ, సరుకు సరఫరాకు మాత్రమే పరిమి తం కావడం ఆందోళన కలిగి స్తోంది. ప్రొద్దుటూరు- కంభం, భాక రాపేట- గిద్దలూ రు, ఓబులవారిపల్లి- వాల్మీకి పురం రైల్వేలైన్ ప్రతిపాదనల దశ దాటక పోవడం నిరుత్సాహాన్ని కలిగిస్తోంది. కడప-బెంగళూరు, కడప-విజయవాడ లైన్ కేటాయింపు ఆశలపైనే అందరి దృష్టి నిలి చింది. నందలూరు రైల్వే లోకోషెడ్‌కు ప్రత్యామ్నాయం, షిర్డీకి రైలు, తిరుపతి-మచిలీపట్నం రైలు కడప మీదుగా వెళ్లే అవకాశం కల్పిం చాలనే డిమాండ్లకు మోక్షం లభించడంపై ఆసక్తి నెలకొంది. తిరుపతి, యర్రగుంట్ల ప్రాంతాల నుంచి రాజధానికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్న నేపథ్యంలో కడప-విజయవాడ, కడప-బెంగళూరు రైలుమార్గాలకు నిధుల కేటాయింపులు చేయాలని ప్రజానీకం ఎదురు చూస్తోంది.





మాట్లాడుతున్న ఈశ్వర్

బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి- రాయచోటి

సంబేపల్లి మండలం దేవపట్లకు చెందిన బాలిక (14)ను కిడ్నాప్ చేసిన వ్యక్తిని తక్షణం అరెస్టు చేసి ఆమెను తల్లిదండ్రులకు అప్పజెప్పాలని ప్రజా స్వామ్యకుల పరిరక్షణ సంస్థ (ఒపిడిఆర్) రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. బాలిక తల్లిదండ్రులతో కలిసి మంగళవారం అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవపట్ల హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న బాలికను అదే గ్రామానికి చెందిన హేమంత్ కుమార్ అనే యువకుడు మాయ మాటలు చెప్పి ఈనెల 21న తీసుకెళ్లినప్పటికీ సంబేపల్లి పోలీసులు ఇప్పటివరకూ అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాలికను కిడ్నాప్ చేసిన హేమంత్ కుమార్ తప్పకుండా ఎవరో ఒకరితో ఫోన్ కాంటాక్ట్‌లో ఉంటాడని పోలీసులు ఆ కోణంలో విచారించలేదని పేర్కొనాన్రు. ఇప్పటికైనా ఎస్‌పి జోక్యం చేసుకుని బాలిక ఆచూకీ కనుక్కొని నేరానికి పాల్పడిన వ్యక్తిపై ఐపిసి 366 ఏ, ఫోక్సో చట్ట ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్, ఉపాధ్యక్షులు చెల్లారెడ్డయ్య, అన్నయ్య, శ్రీరాములు, బాలిక తల్లిదండ్రులు పాల్గొన్నారు

12న వాల్మీకి మహర్షి భవనం ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా పరిధిలోని మదనపల్లె పట్టణం బసిన కొండ గ్రామం డ్రైవర్స్ కాలనీ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఏర్పాటుచేసిన వాల్మీకి మహర్షి నూతన భవనాన్ని ఈ నెల 12న ప్రారంభించనున్నట్లు జిల్లా వాల్మీకి సంఘం నేతలు చలపతి, కృష్ణప్ప పేర్కొన్నారు. వాల్మీకి సంఘం నేతలు మంగళవారం రాయచోటి పట్టణానికి వచ్చిన సందర్భంగా వాల్మీకి సంఘం నేతలను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల యోగానంద బాబు, మండ్ల భక్తవత్సలం, మండ్ల రామాం జనేయులు, సంబేపల్లి రామయ్య, మండ్ల ఆంజనేయులు, పసల నరేష్, మండ్ల రమేష్‌ను కలిసి నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాయచోటి వాల్మీకి సంఘం నేతలు మండ్ల రూపేష్, గువ్వల నాగేంద్ర, మహేష్, శివ తరుణ్, మండ్ల కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన కరీముల్లా

మదనపల్లె అర్బన్: ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా మంగళవారం కడప పట్టణంలో వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్, డైరెక్టర్లు, ఇన్‌స్పెక్టర్లతో వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. దుశ్శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అన్నమయ్య జిల్లాలో మైనార్టీలు అవసరాలు, అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయాని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

రాజంపేట అర్బన్ : అరటి రైతులు యాజమాన్య పద్ధతుల ద్వారా సాగు చేయడం వలన అధిక దిగుబడి వస్తుందని మండల ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు తెలియజేశారు. మంగళవారం మండల పరిధిలోని అనంతరాజుపురం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో అరటి సాగు చేస్తున్న రైతులకు సిగటోక ఆకుమచ్చ తెగులు నివారణ, నాణ్యతతో కూడిన పంట దిగుబడులు సాధించడానికి చేయవలసిన ఇతర యాజమాన్య పద్ధతుల గురించి ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అరటిలో పనామా ఎండు తెగులు, పండు ఈగ నివారణకు తగు సూచనలు చేశారు. గెల తొడుగులు వాడకం ద్వారా రసం పీల్చే పురుగుల భారి నుంచి కాయాలని కాపాడడంతో పాటు మంచి నాణ్యతతో కూడిన పంట దిగుబడులను పొందవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది ఝాన్సీ, కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన అధికారి సురేష్‌బాబు

ఆర్థిక ప్రగతికి పరిశ్రమలే ఆయువు పట్టు : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమలే ఆయువు పట్టు అని జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీసీ హాలులో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన వల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని, తద్వారా జిల్లా ఆర్థిక ప్రగతి కూడా మెరుగు పడుతుందని చెప్పారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నారని ఆ దిశగా జిల్లా అధికారులు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలకు ప్రోత్సాహం అంది వ్వాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలలో ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమల శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు దృష్టి సారించాలన్నారు. యువతకు ఉపాధి ఉపధినిచ్చే నైపుణ్య అభివృద్ధి కల్పనలో సంబంధిత అంశాల్లో శిక్షణ అందించి యువ పారిశ్రా మికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం జిల్లాలో పరిశ్రమల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. ఇందులో సింగిల్ డెస్క్ పోర్టల్ కింద వివిధ కేట గిరీలకు సంబంధించి జిల్లాలో మొత్తం 1431 దరఖాస్తులు అందగా ఇప్పటివరకూ 1379 దరఖాస్తులకు ఆమోదం తెలిపామని చెప్పారు. మిగిలిన వాటికి కూడా అర్హతలను పరిశీ లించి త్వరితగతిన ఆయా శాఖలు అనుమతులు జారీ చేయా లని జెసి సూచించారు. ఇందులో వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం పథకంలో భాగంగా 2020-23 ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ కింద రవాణా రంగంలో ఎస్సీ, ఎస్టీలకు పెట్టుబడి రాయితీ కింద 22 యూనిట్లకు రూ.2.45కోట్లు, పరిశ్రమల సేవారంగంలో (ఎస్సీ,ఎస్టీ) ఒక యూనిటుకు రూ.21.09 లక్షలు, జనరల్ కేటగిరీ కింద 2 యూనిట్లకు గాను పెట్టుబడి రాయితీ మొత్తం రూ.35.62 లక్షలు మంజూర య్యాయని వివరించారు. అనంతరం జిల్లాలో సూక్ష్మ, చిన్న తరహా క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చిన ఔత్సాహిక పరిశ్రమలకు భూమి కేటాయింపు, సేల్ డీడ్ల అనుమతులు గురించి సంబంధిత అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలో నడుస్తున్న పరిశ్రమలకు సంబంధించి అవసరమైన ముడి సరుకు, తదితర అవసరాల కోసం ప్రతిపాదనలు పంపాలని జెసి సూచించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, డిఆర్‌డిఎ పిడి సత్యనారాయణ, ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారి జి. గోపాల్, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ నారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ మునిశంకరయ్య, సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి జాకీర్ హుస్సేన్, టిక్కీ ప్రతినిధి ఎం.రామ్మూర్తి నాయక్, విద్యుత్ శాఖ డిఇ చంద్రశేఖర్ రెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెసి తమీమ్ అన్సారీయా

చెట్లు నరికినవారిపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె అర్బన్: పట్టణంలో చెట్లను నరికేస్తున్న వారిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో చాలా చోట్ల దాదాపు 30-40 సంవత్సరాల వయస్సు గల చెట్లను పూర్తిగా నరికివేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని ఆరోపించారు. చెట్ల నరికివేతకు గల కారణాలను విచారించగా ఇంటిపైకి కొమ్మలు వస్తున్నాయని, ఆకులు రాలుతున్నాయని కారణాలు చెబుతున్నారన్నారు. గతంలో అమ్మచెరువుమిట్ట నుండి చూస్తే మదనపల్లె పట్టణం పూర్తిగా పచ్చదనంతో నిండి ఇండ్లు కనబడేవి కావని, ప్రస్తుతం విచక్షణారహితంగా చెట్లు నరికివేస్తున్న కారణంగా పచ్చదనం క్రమంగా లోపిస్తున్నదని పేర్కొన్నారు. వాయు కాలుష్యం అధికమవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చెట్లు నరికివేత సంబంధిత అధికారుల అనుమతితో జరుగుతున్నదా లేదా ప్రజలే వారి ఇష్టానుసారంగా చెట్లను నిర్మూలిస్తున్నారో తెలియడం లేదన్నారు. ప్రభుత్వం వారు చెట్ల పెంపకానికి, పర్యావరణ పరిరక్షణకు లక్షలాది రూపాయలు వెచ్చిస్తుండగా, ప్రజలు చాలా చిన్న చిన్న కారణాలకే తమ స్వార్థం కోసం చెట్లను నరికివేస్తుండటం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనధికారికంగా చెట్లను నరికివేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకొని, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకొని పచ్చదనాన్ని,చెట్లను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

నాటుసారా మరణాలపై సమగ్ర విచారణ : ఎస్‌పి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలోని పుల్లారెడ్డివీధికి చెందిన చేనేత కార్మికుడు రమణ, భవన నిర్మాణ కార్మికుడు రవి సోమవారం రాత్రి నాటుసారా తాగి మృతిచెందిన విషయం విదితమే. మంగళవారం ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు, ఎఎస్‌పి రాజమల్లు మదనపల్లెకు చేరుకుని మరణాలపై సమగ్ర విచారణ చేపట్టారు. పుల్లారెడ్డివీధికి చేరుకుని ఘటనపై బాధిత కుటుంబ సభ్యులను, స్థానికులను విచారించారు. వారి నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. సంఘటనా స్థలాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆ వీధిలోని చిల్లర దుకాణం చుట్టూ సారా ప్యాకెట్లు పడిఉండడాన్ని గుర్తించారు. సారా విక్రేతల వివరాలను సేకరించారు. అనంతరం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ కార్మికుల మరణాలపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు చెప్పారు. రమణ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, శ్వాసకోశ సమస్యలతో మగ్గం పనులు మానేసి వైద్యం చేయించుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. మద్యం సేవించకూడదని వైద్యులు చెప్పినా వినకుండా బలవంతంగా సేవించి ప్రాణాలు కోల్పోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. రవి పూర్తిగా మద్యానికి బానిస కావడంతో శరీరంలో అవయవాలు చెడిపోయి తీవ్ర అనారోగ్యం బారినపడ్డారన్నారు. మందులు తినకుండా యథాప్రకారం సారా సేవించి మరణించాడని బాధిత కుటుంబ సభ్యులు చెప్పినట్లు వివరించారు. కార్మికులు అనారోగ్యంతో బాధపడుతూ పూటుగా నాటుసారా సేవించి మృతిచెందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. మరణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతుల శరీర అంతర్గత భాగాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్(ఎఫ్‌ఎస్‌ఎల్)కు పం పుతున్నామన్నారు. మెడికల్ రిపోర్టు ఆధారంగా మరణాలకు గల కారణాలు తెలుస్తాయన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. సబ్ డివిజన్‌లో నాటుసారా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్ఇబి పోలీసులతో కలసి సంయుక్తంగా దాడులు నిర్వహిస్తూ నివారణకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గత నెలలో 92 సారా కేసులు నమోదు కాగా, 56 మందిని అరెస్టు చేసి వారినుంచి 407 లీటర్ల సారా స్వాధీనంతో పాటు 17.910 లీటర్ల ఊటను ధ్వంసం చేశామన్నారు. గతేడాది 1,767 మద్యం కేసులు నమోదు కాగా 9,039 మందిని అరెస్టు చేశామన్నారు. ఈ ఏడాదిలో సారా కేసులు పెరిగే అవకాశం ఉందని వివరించారు. జిల్లాలో 97 ప్రాంతాలను సారా రహిత గ్రామాలుగా గుర్తించామన్నారు.

ప్రజా వినతులకు సత్వర పరిష్కారం

సచివాలయాల తనిఖీలో కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-పీలేరు

సచివాలయానికి వచ్చే వివిధ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ గిరీష సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని బోడుమల్లువారిపల్లె, వేపులబైలు గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలతో సచివా లయానికి వస్తుంటారని, వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ప్రజలకు జాప్యం లేకుండా అందించాలని అప్పుడే లబ్ధిదారులకు మనపై నమ్మకం కలుగుతుం దన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయిన వేపులబైలు గ్రామస్తులకు వెంటనే నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. వేపులబైలు గ్రామానికి సంబంధించి 366 మంది భూములు కోల్పోయిన రైతులున్నారన్నారు. నష్టపరిహారం పంపిణీలో ఎటువంటి సమస్యలున్నా ఉన్నతాధికారులకు తెలియజేసి పరిహారం అందించాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వీఆర్వోకు హెచ్చరించారు. సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భవతులున్నారు, ఎంత మంది రక్తహీనతతో బాధపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. రక్తహీనతతో బాధపడే వారందరికీ ఐరన్ టాబ్లెట్లు, పౌష్టికాహారం అందేటట్లు చూడాలని ఎఎన్ఎంకు సూచించారు. ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లుండాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న జగనన్న గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇళ్ల నిర్మాణాలలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయుష్మాన్ భారత్ ఇకెవైసి త్వరితగతిన పూర్తి చేయించాలని ఎంపిడిఒను ఆదేశించారు. ఇకెవైసి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, గడువు దాటి ఏ ఒక్కఅర్జీ కూడా ఉండకూడదన్నారు. మ్యుటేషన్ అర్జీలను రిజెక్ట్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్స్ ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఎంపిడిఒకు సూచించారు. అనంతరం సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల కేలెండర్, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిపి సతీష్ కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు జయలక్ష్మీదేవి, చెంగల్రాయుడు, ఎంపిటిసి మధుసూదన్ రెడ్డి, తహశీల్దార్ రవి, ఎంపిడిఒ మురళీమోహన్‌రెడ్డి, వివిధశాఖల అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది ప్రలు, రైతులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం : గడికోట

ప్రజాశక్తి రాయచోటి టౌన్



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్ట ణంలోని ఐకె ఒలంపియాడ్ పాఠశాలలో యూత్ ఐకాన్ వినయ్ కుమార్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ పోటీలను శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. క్రీడాకా రులను పరిచయం చేసుకుని సెమీ ఫైనల్ పోటీలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలు పోటములును సమానంగా స్వీకరించాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. బాలురుతో సమా నంగా బాలికలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. యూత్ ఐకాన్ వినయ్ కుమార్ క్రీడాకారుల ప్రోత్సాహానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గాలివీడు ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. పిఆర్‌టియు క్రమశిక్షణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఓటమిని సవాళ్లుగా స్వీకరించి గెలుపొందాలన్నారు. కార్యక్రమంలో ఐ కె విద్యాసంస్థల అధినేత ఇర్షాద్, వీరాంజనేయులు, అమర్నాథ్‌రెడ్డి, ఓబులేసు, కరుణాకర్, లలితమ్మ, పిటి ఉపాధ్యాయులు, క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో గర్భిణి మృతి



మృతి చెందిన గర్భిణి పుష్ప

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రిలో సోమవారం రాత్రి గర్భిణి మృతి చెందింది. రామసముద్రం మండలంలోని పెద్దకురవపల్లె పంచాయతీ మట్టవారిపల్లెకు చెందిన రెడ్డిశేఖర్ భార్య పుష్ప(26) కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని విశ్వం కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఈనేపథ్యంలో సోమవారం రాత్రి పురిటినొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు మదనపల్లెలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ బిపి, పల్స్ రేటు పడిపోయి. హార్ట్ బీట్ తగ్గిపోవడంతో కోమాలోకి వెళ్లిపోయింది. ఈ క్రమంలో అక్కడి వైద్యులు స్థానిక మరో ప్రయివేటు ఆస్పత్రికి రెఫర్ చేశారు. అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి చికిత్స అందిస్తుండగా అంతలోనే ఆమె మృతి చెందింది. కాగా పుష్పకు మొదటి కాన్పులో జన్మించిన నాలుగేళ్ల బాలిక ఉంది. రెండోకాన్పు కోసం మదనపల్లెకు వచ్చి మరణించడంతో బాధిత కుటుంబంలో విషాదం అలుముకుంది. సమాచారం అందుకున్న కళాశాల నిర్వాహకులు విశ్వం ప్రభాకర్‌రెడ్డి, సహచర అధ్యాపకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో ఆస్పత్రికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం టూటౌన్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి, తల్లీబిడ్డను బంధువులకు అప్పగించారు. ఈ ఘటనతో మట్లవారిపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు విచారిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

ఆర్‌జెడి, డిఇఒలు ప్రచారాలు మానుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు ఆర్‌జెడి, డిఇఒలు ప్రచారం చేస్తున్నారని, వారి తీరుమారాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.నరసింహ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపా ధ్యాయ, గాడ్యువేట్ ఎన్నికల నేపథ్యంలో ఆర్‌జెడి, డిఇఒలు వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం తెర వెనుక కృషి చేయడం సిగ్గుచేటన్నారు. ఒకవైపు ఇదే అధికారులు నిబంధనలకు అతిక్రమించి పనిచేస్తే చర్యలు తీసుకుంటామని చెబుతూనే మీరే నిబంధనలను అతిక్రమించడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలలో ప్రయివేటు విద్యా సంస్థలలో ఉపాధ్యాయ ఓటర్లు దొంగ ఓట్లు విచ్చలవిడిగా నమోదయ్యాయని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. ఒకవైపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి విచ్చలవిడిగా ప్రలోభాల గురి చేసేలా వ్యవహార శైలి ఉందన్నారు. అందరినీ ప్రలోభాల చేసే ప్రయత్నాలు ప్రభుత్వ అధికారుల చేతనే లోపాయికారి ఒప్పందాలు కుదు ర్చుకుం దని పేర్కొన్నారు. అధికారులు మాత్రం పట్టించుకోలేదని దానికి పాఠశా లల్లో విచ్చలవిడిగా నమోదైన ఉపాధ్యాయ ఓట్లే నిదర్శనమన్నారు. నిబంధన అతిక్ర మించి ఎన్నిక ప్రచారం చేస్తున్న ఆర్‌జెడి, డిఇఒలపైన ఎన్నికల అధికారులు విచా రణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి, యువజన సంఘా ల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమా వేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సాయి కుమార్, సిఐటియు నాయకులు ఫయాజ్, ఎస్ఎఫ్ఐ నాయకులు నరేష్, నిరంజన్, శ్రీనాథ్, రాజు పాల్గొన్నారు.



రోడ్డుపై నూర్పిడికి వేసిన ఉలవపంట

రోడ్డుపై ఉలవ పంట నూర్పిడి

ప్రజాశక్తి-కలకడ

రోడ్లపై ఉలవపంట నూర్పిడి వేయడం వల్ల ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. మండలంలోని పలు గ్రామాలలో రైతులు తమ పొలాలలో ఉలవ పంటను పండించారు. ఈ పంటను నూర్పిడి చేయడానికి గతంలో ఎద్దులు, ట్రాక్టర్లు కర్రలతో కొట్టి ఉలవ నూర్పిడి చేసేవారు. ప్రస్తుతం రైతులు అలా చేయకుండా రోడ్ల పైన ఉలవ పంటను వేసి వచ్చి పోయే వాహనముల చేత తొక్కించి నూర్పిడి చేస్తున్నారు. కార్లు రోడ్లపై ప్రయాణిం చేటప్పుడు వాటికి ఉన్న సైలెన్సర్లు వేడెక్కడం వల్ల ఉలవపంట సైలె న్సర్లకు తగిలి మంటలు ఏర్పడి ప్రమాదాలు జరిగేందుకు ఎంతో అవకాశాలు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులు బ్రేకులు వేసిన ప్పుడు జారి పడి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. రైతులు పంట నూర్పిడి కోసం ప్రాణాలపైకి తెచ్చు కుంటు న్నారని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా స్థానిక అధికారుల స్పందించి ఉలవ పంట నూర్పిడి రోడ్లపై జరగకుండా రైతు లకు సూచనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి లోకేష్ భరోసా

ప్రజాశక్తి - బి.కొత్తకోట

మైనార్టీల అభ్యున్నతికి టిడిపి జాతీయప్రధానకార్యదర్శి నారా లోకేష్ భరోసానిచ్చారని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్ఎం. ఫర్వీన్‌తాజ్ పేర్కొన్నారు. నాలుగో రోజుల పాదయాత్ర పూర్తయిన వెంటనే వికోట మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫర్వీన్‌తాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ముస్లింలకు అన్యాయం చేస్తుందన్నారు. యువగళానికి యువత, మహిళలు, రైతులు, కార్మిక, కర్షకులు అన్నివర్గాల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, ఎంఎ.షరీఫ్, ముస్తాక్ అహ్మద్, అత్తర్ చాంద్ బాషా, స్థానిక మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కలకడ

అనారోగ్యంతో కుటుంబ యజమాని మృతి చెందడంతో తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం అందజేసినట్లు ఎంపిడిఒ సిహెచ్.నారాయణ తెలిపారు. మండల కేంద్రమైన కలకడ సచివాలయం పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో కాపురముంటున్న షేక్ సైపుల్లా అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య యాస్మిన్‌కు వైఎస్ఆర్‌బీమా పథకం ద్వారా తక్షణ సాయంగా రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ మునీంద్ర నాయక్, ఎపిఎం రమేష్, సచివాలయసిబ్బంది శ్రీనివాసులు, వైసిపి నాయకులు షావత్‌అలీఖాన్, జిలానిభాష పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - బి.కొత్తకోట

పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆదివారం ఫ్రెషర్స్‌డేను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించడం ఆనవాయితీ వస్తోందన్నారు. నూతన విద్యార్థులకు గొప్పగా స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్‌డేని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ ఎం.శంకరయ్య, ఎంఇఒ రెడ్డిశేఖర్‌లు హాజరవడం సంతోషంగా ఉందన్నారు. తెలిపారు. బి. కొత్తకోట టౌన్‌ఫస్ట్, వందశాతం ఉతీర్ణత సాధించిన విద్యార్థిని ఎంపిడిఒం, ఎంఇఒలు ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



చేపల చెరువులకు వేలంపాట నిర్వహిస్తున్న ఎంపిడిఒ, సర్పంచ్

వేలంపాట ఆదాయం రూ.4.35 లక్షలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

చేపల చెరువుల వేలంపాట ద్వారా వెంగంవారిపల్లి గ్రామపంచాయతీకి రూ.4.35 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఎంపిడిఒం లీలా మాధవి తెలిపారు. మంగళవారం వెంగంవారిపల్లి గ్రామసచివాలయం వద్ద సర్పంచ్ జి.శ్రీవాణి నవీన్, మండల కో-సభ్యులు మహమ్మద్‌రఫీ, పంచాయతీకార్యదర్శి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఆరు నెలలకాల వ్యవధికి గాను చేపల చెరువుల వేలంపాటను నిర్వహించారు. సుమారు 20 మంది వేలంపాటదారులు డిపాజిట్లు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. 17చెరువులకు వేలంపాట నిర్వహించగా రూ.4.35 లక్షలు ఆదాయం సమకూరిందన్నారు. రాగిమాకుల చెరువును సైదాపేటకు చెందిన సాముద్దీన్ అత్యధికంగా రూ.76వేలకు, ఎర్రచెరువును రూ.75.500వేలకు ఈ.కృష్ణయ్య దక్కించుకున్నారు. సాకిబండచెరువును జి.అంజప్ప రూ.65.500వేలకు సొంతం చేసుకున్నారు. వేలంపాటదారులు సంబంధిత చెరువులలో జులై 30 వరకు చేపల పెంపకం, చేపల విక్రయం చేసుకోవచ్చని ఎంపిడిఒ తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నవీన్, బోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మంజుల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన టిడిపి నాయకులు

నిమ్మనపల్లి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మంగళవారం మండలానికి చెందిన టిడిపినాయకులు, మండల తెలుగు యువత అధ్యక్షులు చిన్నబాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా లోకేష్ కుప్పం నుండి 4000 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారని అన్నారు.

ఆదర్శవంతంగా సిఎం జగన్ పాలన : 'గడికోట'

ప్రజాశక్తి-గాలివీడు

ఆదర్శంగా, పారదర్శకంగా సిఎం వైఎస్.జగన్ పాలన సాగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు మండలం పందికుంట గ్రామంలోని తాండా, బత్తిన వాండ్లపల్లె, కొర్లకుంట గ్రామంలో ఎగువ తువ్వపల్లె, దిగువ తువ్వపల్లె లలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలుతో సకల జనుల సంక్షేమం జరుగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, గుమ్మాఅమర, సర్పంచ్‌లు హనుమాన్ నాయక్, ఉమాపతిరెడ్డి, రామాంజులు రెడ్డి, జ్యోతమ్మ, ఎంపిటిసి ముత్యాలమ్మ, జనార్దన్‌రెడ్డి, నాయకులు భానుమూర్తి రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఖాసీం, రఘునాథ, మాజీ ఎంపిటిసి వీరనాగయ్య, గోపాల్ నాయక్, ఇరగంరెడ్డి, రమణారెడ్డి, గంగాధర్



గడప గడపకూ కార్యక్రమంలో వృద్ధురాలిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

నాయుడు, శివ గంగాధర్, రామకృష్ణమ నాయుడు, వైసిపి నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైళ్ల నిలుపుదల కోసం సంతకాల సేకరణ



రైళ్ల నిలుపుదల కోసం సంతకాలు సేకరిస్తున్న ఐకెపి నాయకులు

ప్రజాశక్తి-నందలూరు

బ్రిటిష్ కాలం నుండి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న, నందలూరు రైల్వే కేంద్రంలో కరోనా సంక్షోభంలో కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల కోసం, ఐకెపిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ప్రజల నుండి బస్టాండు కూడలిలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గం యువజన నాయకులు మేడా విజయశేఖర్ రెడ్డి సంతకాల సేకరణకు తన మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అదేవిధంగా సొంత మండలంలో నెలకొన్న రైల్వే కేంద్రంలోని సమస్యలతో పాటు, ఇతర సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకోసం ఎంత ఖర్చైనా భరిస్తానని హామీ ఇచ్చారు. ఐకెపిఎస్ నాయకులు పోతరాజు మస్తానయ్య, ఆర్ముగం విశ్వనాధులు మాట్లాడుతూ గతంలో స్థానికంగా నూతన రైల్వే పరిశ్రమ ఏర్పాటు కొరకు సుమారు 77 రోజులపాటు వివిధ రకాలుగా ఉద్యమాలు చేసినట్లు తెలిపారు. ఆరోజు హామీ ఇచ్చిన నాయకులు, అధికారులు నేడు తమ ఊరిపై సీత కన్ను వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మారు నందలూరు రైల్వే కేంద్రం పూర్వవైభవం సంతరించుకునేంతవరకు పోరాడతామని ధీమా వ్యక్తం చేశారు. సంతకాల సేకరణలో ఐక్య ప్రగతిసంఘం నాయకులు, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, సిపిఐ జిల్లానాయకులు మహేష్, టిడిపి నాయకులు మోడపోతుల రాము, ముస్లిం మైనార్టీ నాయకులు జుల్ఫికర్, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.8.12 లక్షలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండపైనున్న భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను మంగళవారం లెక్కించారు. ఆలయ కమిటీ చైర్మన్ కెఆర్.మల్ రెడ్డి, ఆలయఇన్స్పెక్టర్ శశికుమార్, ఇఒ రమణల సమక్షంలో ఉండి కానుకలను లెక్కించారు. హుండీ ఆదాయం రూ.8.12లక్షలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు, సుదర్శన్, సుజాత, కొండకిట్ట పాల్గొన్నారు.

మిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-కురబలకోట

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదన పల్లెలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫె. సర్‌గా పనిచేస్తున్న కిరణ్ కుమార్‌కు చెన్నై లోని వెల్టెక్ యూని వర్సిటీ నుంచి డాక్టరేట్‌ను పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువ రాజ్ తెలిపారు. మోడలింగ్ అండ్ సిములేషన్ ఆఫ్ హెటెరో స్ట్రక్చర్ స్కాటి బారియర్ మొస్ఫెట్ ఫర్ లో పవర్ అప్లికేషన్స్ అను అంశంపై చేసిన పరిశోధనలకుగాను డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లుగా తెలిపారు. కిరణ్ కుమార్‌ను కళాశాల కరెస్పాండంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ళ, విభాగాధిపతి ఎస్.రాజశేఖరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



డాక్టరేట్ సర్టిఫికేట్ ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ సి.యువరాజ్

పేదలకు అల్పాహారం

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ, అరవపల్లి ఆర్‌అండ్‌బి అతిథిగృహ సమీపంలో లయన్స్‌క్లబ్ మాజీఅధ్యక్షులు అబ్బిగారి రాజేంద్రప్రసాద్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన సోదరుల సౌజన్యంతో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సంస్కరణ సభలో సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కడప జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాల్లో కూడా సృజనాత్మకత కలిగిన కవులను గుర్తించి, వారిని తగు రీతిన సత్కరించడం అలాగే అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా పని చేసి ఇతర ప్రాంతాల్లో కూడా నందలూరుకు పేరు, ప్రఖ్యా తులు తెచ్చిన అబ్బి గారి రాజేంద్రప్రసాద్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అబ్బిగారి కుటుంబీకులు వేణుగోపాల్, సురేంద్రబాబు, గౌరీశంకర్, అడిషనల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జయభాస్కరరావు, నందలూరు బార్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి నరసింహులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కుర్రా మణి యాదవ్, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్యామనబోయిన గురుప్రసాద్, రాము, కొత్తపల్లి రాజాచారి, కానకుర్తి వెంకటయ్య, చామంచి పెంచలయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు రమణ, మేస్త్రిశంకర్, ఉమ్మడిశెట్టి రమేష్, పుత్తావెంకటేష్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ నీటి సరఫరాయే లక్ష్యం

ప్రజాశక్తి- బి.కొత్తకోట

పట్టణంలోని కొళాయి కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి నీటిని సరఫరా చేయడమే లక్ష్యమని ఒకటవ వార్డు సచివాలయం కన్వీనర్ గుమ్మడికాయల చాంద్‌బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాలతో, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్ సూచనల మేరకు నగర పంచాయతీ ఒకటవ సచివాలయం పరిధిలో ప్రజలకు మెరుగైన నీటి సౌకర్యం కల్పించడంలో భాగంగా నీటి కొళాయిలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలసమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఒకటో సచివాలయం పరిధిలోని కుటుంబాలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు.

మంత్రి దృష్టికి నందలూరు సమస్యలు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని సమస్యలను డిప్యూటి సిఎం అంజద్‌బాషా దృష్టికి తీసుకపోయినట్లు జిల్లా వక్ఫ్‌బోర్డ్ కార్యదర్శి సయ్యద్‌అమీర్ అన్నారు. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కరిముల్లా సహకారంతో మంగళవారం మంత్రిని కలిసినట్లు తెలిపారు. ముఖ్యంగా మండలంలో ఉర్దూ కళాశాల, మసీదుల మరమ్మతులు, ఇతర సమస్యలపై చర్చించినట్లు పేర్కొన్నారు.

ముగిసిన వెంకన్న బ్రహ్మోత్సవాలు

తంబళ్లపల్లి : కోసవారిపల్లెలో వెలసిన ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో 11రోజులుగా జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగి సాయి. ఆలయ అర్చకులు కృష్ణ ప్రసాద్ భట్టార్, రాఘవేంద్ర స్వామి, రమేష్ బాబుల ఆధ్వర్యంలో స్వామివారికి సాంప్రదాయబద్ధంగా శాస్త్రక్తంగా స్థాపన తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పలు రకాల పుష్పాలతో పుష్పయాగంలో భాగంగా స్వామివారిని పుష్పాలంతో అలంకరించారు. పుష్పయాగం భక్తులకు కనువిందు చేసింది. స్వామి వారిని కళ్ళారా తిలకించి భక్తులు తరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు శ్యామలమ్మ, రఘునాథ్, శంకర్ రెడ్డి, రమణారెడ్డి, హరీష్ పాల్గొన్నారు.

పెద్దివీడులో పొలంబడిపై అవగాహన

వీరబల్లి : క్లస్టర్ లెవెల్ పొలంబడిలో భాగంగా అగ్రికల్చర్ ఆఫీసర్ స్వాతి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పెద్దవీడు పంచాయతీ రెడ్డి వారిపల్లి, బిసి కాలనీ రైతులకు వేరుశనగ, పొద్దుతిరుగుడు పాలాల్లో పొలంబడి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ హాజరై రైతుల పొలంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. వేరుశనగ పొద్దుతిరుగుడు పంట, విత్తనం విత్తెముందు నుంచి విత్తనం తయారయ్యే వరకు రైతు అవలంభించాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపైనా, తక్కువ పెట్టు బడితో, ఎక్కువ దిగుబడులు సాధించేలా అవగాహన కల్పించారు. ప్రతి గురువారం రైతు పొలంలో పొలంబడి నిర్వహిస్తామని చెప్పారు. పొద్దుతిరుగుడు పంటలో పొగాకు లద్దే పురుగు, శనగ పచ్చ పురుగు, పొలాల్లో ఉన్నప్పుడు రసాయన మందులు వాడకుండా విషపు ఎర్రలను, లింగాకర్షణ బుట్టలను పురుగుల ఉధృతి తగ్గుతుందన్నారు. బృందాలుగా ఏర్పడి వారు పంటను పరిశీలించి, నేల, మొక్క, ఆరోగ్య స్థితి కలుపు మొక్కలు పురుగు తెగుళ్ల వాతావరణం వాటిపై రైతులకు సూచనలు, సలహాలు ఇస్తారు. ఇచ్చిన సలహాలు సూచనలు అమలు చేస్తే రైతులకు దాని ప్రతిఫలం ఎలా ఉంటుందో రైతుల స్వయంగా తెలుసుకోవచ్చు అన్నారు. మూడు సీజన్లకు సంబంధించి మేలైన యాజమాన్య పద్ధతుల పాటించి పంట సాగు చేసిన రైతులకు జిఎపి సర్టిఫికెట్ ఇస్తారని తెలిపారు. దీని వల్ల వారు పండించిన దిగుబడులకు అధిక గిట్టుబాటు ధరలు పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమానికి ఏవో లక్ష్మణ్ రెడ్డి, ఏలు శ్రీకాంత్, సావిత్రి, జయరాణి, మల్లికా, ఎఇఒ షణ్ముగం, సుచరిత, అన్ని గ్రామాల రైతులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ మనోహర్

ప్రమాద బీమా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - వీరబల్లి

మండల పరిధిలోని కె.ఎమ్.పల్లెకు చెందిన రామ్‌పేట సాయి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంతో మరణించారు. మృతుడు వీరబల్లి మండల పరిధిలోని ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో బ్యాంక్ ఖాతా, రూపే ఎటిఎం కార్డు తీసుకున్నాడు. మృతుడి తండ్రి రాంపేటి వెంకట్రామ రూపే ఏటీఎం కార్డ్ ప్రమాదం బీమా దరఖాస్తు చేసుకున్నాడు. ఈనేపథ్యంలో మంగళవారం ఎపిజిబి మేనేజర్ మనోహర్ మృతుడు తండ్రికి రూ. 2లక్షలు చెక్కును అంద జేశారు. ఈసందర్భంగా మృతుడి తండ్రి మాట్లాడుతూ తన కొడుకు తీసుకున్న రూపే ఎటిఎం కార్డు కు ప్రమాదం బీమా రూ.2 లక్షలున్నాయనే విషయం కూడా తెలియదని బ్యాంకు మేనేజర్ కృషితో బీమా సొమ్ము తీసుకోవడం సంతోషకరమని చెప్పారు. ఈ సంద ర్భంగా బ్యాంకు మేనేజర్ కె.మనోహర్ మాట్లాడుతూ రూపే కార్డు తీసు కున్న ప్రతి ఒక్కరికీ ప్రమాద బీమా రూ. 2 లక్షలు అందజేస్తారని తెలిపారు. అలాగే బ్యాంకులో 18 సంవత్సరముల నుంచి 50 సంవ త్సరాల లోపు ఉన్న ఖాతాదారు లందరూ ప్రతిఒక్కరు తప్పనిసరిగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకం కింద కేవలం సంవత్సరానికి రూ. 436 ప్రీమియం చెలిస్తే సహజ మరణానికి రూ.2 లక్షలు , 18 సంవత్సరముల నుంచి 70 సంవ త్సరాల లోపు ఉన్న ఖాతాదారు లందరూ ప్రధానమంత్రి సురక్ పథకం కింద ప్రమాద బీమా రూ.2 లక్షలు తీసుకోవచ్చున్నారు. మీ గ్రాములలో బ్యాంకు మిత్ర ద్వారా ఈ సేవలను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచించారు. రైతులు తీసుకున్న రుణం ఏడాది లోపు రెన్యువల్ చేసుకున్నట్లయితే వడ్డీ శాతం తక్కువగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఎం.శివరామకృష్ణ, కె.హనుమంతరావు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే 'చింతల'

కలికిరి : మండలంలోని మూరేవాండ్లపల్లిలో వైసిపి బిసి నాయకులు రవికుమార్ వివాహానికి ముందుగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరై పెళ్లికొడుకును ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ నల్లారితిమ్మారెడ్డి, జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, శివయోగ శివాజీ, నాయకులు సతీష్ రెడ్డి, నాగిరెడ్డి, జిల్లా హరి, వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ, రెడ్డప్ప, ఆగాముద్దీన్ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రఘురామయ్య

వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రఘురామయ్య పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లిలోని 1,2 హాస్టల్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా విద్యార్థుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిం చాలని సూచించారు. రికార్డుల పరిశీలించి రికార్డులు పక్కాగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో ఇష్టంగా చదివి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో వసతి సంక్షేమ అధికారులు రమేష్ బాబు, శ్రీనివాసులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



బండిరేవుకోనను పరిశీలిస్తున్న వ్య.కా.స నాయకులు

బండిరేవుకోనను నిర్మించండి : వ్య.కా.స

ప్రజాశక్తి-ఓబులవారిపలి

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న బండిరేవుకోన జలాశయాన్ని నిర్మించాలని సిపిఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షుడు ఎం.జయరామయ్య మాట్లాడుతూ నదీ పరివాహక ప్రాంతం కాని కోడూరు ప్రాంత రైతులకు బండిరేవుకోన ఉపయోగ పడుతుందని అన్నారు. అటవీశాఖ అనుమతులు లేక ఈ ప్రాజెక్ట్ మూలనపడిందని తెలిపారు. శేషాచలం అడవుల నుండి వచ్చే వర్షపునీరు ఈ ప్రాంతంలోని వాగులు, వంకల ద్వారా చెయ్యేరులో చేరి సముద్రం పాలవుతోందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 10 వేలఎకరాల భూమి సాగులోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.రమణ కె.కేశవులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల పరిధిలోని బాలిరెడ్డిగారిపల్లె, తంబళ్లపల్లి లో కుష్టి వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** కుష్టు వ్యాధి నిర్మూలనకు సమిష్టిగా కృషిచేస్తామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇమ్మనుయేలు పేర్కొన్నారు. మంగళవారం సి.గొల్లపల్లి పంచాయతీ మండ్యం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో కుష్టువ్యాధి నిర్మూలన పై ఆవాహన కార్యకము నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ విశ్వనాథ రెడ్డి, వైఎస్ ఎంపిపి ,శారదా, ఆయుర్వేద డాక్టర్ ఖాదర్‌భాషా, సూపర్వైజర్ శివయ్య, ప్రసన్నలక్ష్మీ ,పంచాయతీ కార్యదర్శి మొహ్మద్, నరేంద్ర ఎఎన్ఎం పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

దాడి చేసిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని అగ్రహారం పంచాయతీకి చెందిన ఓ వ్యక్తిపై 8 మంది దాడి చేసిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ ఫాతిమా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నిమ్మనపల్లి మండలం అగ్రహారం గ్రామం మంచుకుంట పల్లెకు చెందిన మొరంపల్లి నరేంద్రకు చెందిన పట్టా భూమి నందు మంచుకుంట పల్లెకు దారిని వదలాలని అదే పల్లెకు చెందిన దేవేంద్ర, భాస్కర, వెంకటరమణ, పెద్ద రెడ్డప్ప, సోమశేఖర్, జయసింహ, సునీల్, వంశీలు జనవరి 8న గొడవ చేసి నరేంద్ర పై దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసి, ఆపై కోర్టులో మొరంపల్లి నరేంద్ర ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కోర్టు స్థానిక ఎస్ఐకు నోటీసులు పంపడంతో ఎస్ఐ ఫాతిమా సంఘటపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కూలీలను తరలిస్తున్న ఆటో బోల్తా

పలువురికి గాయాలు

ప్రజాశక్తి - రామసముద్రం

మండల కేంద్రం నుండి మినికి మార్గ మధ్యలో రచ్చ వద్ద కూలీలను తరలిస్తున్న ఎపి 03 టిఎ 4965 నంబరు గల ఆటో బోల్తా పడింది. వివరాల్లోకి వెళితే పెద్దపంజానికి చెందిన రోజువారి కూలీలు రామసముద్రం మండలంలో కాలిఫ్లవర్ తోట కత్తిరింపు పనులకు వెళ్లి తిరిగి వెళ్తున్న క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పది సంవత్సరాలు లోపు ఇరువురు చిన్న పిల్లలు మరో 18 సంవత్సరాలు యువకుడు, ఆటో డ్రైవర్ సహా గాయపడ్డాడు. ప్రమాదం గమనించిన స్థానికులు 108 కు సమాచారం అందించారు. అనంతరం వారిని పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఆపరేషన్ వికటించి బాలింత మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆపరేషన్ వికటించి ఓ బాలింత మృతిచెందిన సంఘటన మంగళవారం మదనపల్లెలో జరిగింది. పట్టణంలోని విజయ్‌నగర్‌కాలనీకి చెందిన పావని(21) వారంరోజుల కిందట పురిటినొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు సిజేరియన్ చేసి మగబిడ్డను బయటకు తీశారు. రెండురోజుల కిందట డిశ్చార్జి చేసి ఇంటికి పంపారు. తీవ్ర అస్వస్థతకు గురై కిందపడిపోవడంతో కుటుంబసభ్యులు హుటాహుటిన జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈ ఘటనతో బాధిత కుటుంబంలో విషాదం అలుముకుంది. ఆపరేషన్ వికటించడంతో బాలింత మృతిచెందినట్లు బాధితులు ఆరోపించారు. అనంతరం మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లిపోయారు.

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి జైలు శిక్ష

ప్రజాశక్తి-నందలూరు

చెక్‌బౌన్స్ కేసులో నిందితుడికి నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కె.లత నాలుగున్నర సంవత్సరం జైలుశిక్ష విధించారు. వివరాల్లోకి వెళితే..గత కొద్ది సంవత్సరాల క్రితం విఆర్ఒ విధులు నిర్వహిస్తున్న ముద్దాయి బి.రాజశేఖర్ రెడ్డి ఫిర్యాదిదారులైన ఎర్రి పాపయ్యగారిపల్లెకు చెందిన బి.రాజశేఖర్ రెడ్డి వద్ద నుంచి చేబదులుగా రూ.8 లక్షలు, నాగిరెడ్డి పల్లెకు చెందిన పి.మస్తానయ్యవద్ద నుంచి రూ.6.30 లక్షల తీసుకున్నాడు. నిందితుడు ఆడబ్బులను తిరిగి చెల్లించేందుకు మూడు బ్యాంకు చెక్కుల రూపంలో ఇవ్వగా అవి బౌన్స్ అయ్యాయి. దీంతో బాధితులు నందలూరు కోర్టును ఆశ్రయించడంతో జడ్జి కె.లత ముద్దాయి ఉద్దేశపూర్వకంగా ఈ చెక్కులు ఇచ్చారని భావించి ఒక్కో చెక్కుకు ఏడాదిన్నర జైలు శిక్ష చొప్పున మూడు చెక్కులకు నాలుగున్నర సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించారు. తిరిగి ఆ డబ్బులు చెల్లించాలని, మరో ఆరునెలల పాటు జైలుశిక్ష అనుభవించాలని తీర్పునిచ్చారు.